కురుస్తూ ఉండడంవల్ల రోడ్డు దాదాపు నిర్మానుష్యం అయిపోయింది.

రాత్రి పదయింది. వర్షం తగ్గే సూచనలేవీ లేవు. ఊరంతా సద్దుమణిగింది. వీధి లైట్లు పోవడం వల్ల బయటంతా చీకటిగా వుంది. మెరిసినప్పుడల్లా నీటి మీద కాంతి విశ్లేషణం చెందుతోంది.

"ఫరవాలేదు -లోపలికి రండి" మళ్ళీ అన్నాడు రావు. "వర్షం తగ్గగానే వెళ్ళిపోదురుగాని"

ఆ అమ్మాయి యిక తప్పదన్నట్టు ఇబ్బందిగా లోపలి కడుగు పెట్టింది. రావు తలుపు వేసేశాడు. హోరున గాలి వీస్తోంది బయట.

"కూర్చోండి!" అన్నాడు. ఆమె కూర్చోలేదు. చుట్టూ చూసింది. ఆమె భావాన్ని గ్రహించినట్టు అతడు నవ్వి, "ఇంట్లో ఎవరూ లేరు- నేనొక్కణ్ణే" అని, ఆమె కళ్ళలో లీలగా కదిలిన భయాన్ని గ్రహించకుండా "ఒక్క క్షణం" అంటూ లోపలికి వెళ్ళాడు.

శైలజ గదంతా కలియ చూసింది. మధ్యలో నాలుగు కుర్చీలు, గోడకి రెండు కాలెండర్లూ, మూలగా రాక్‌లో పుస్తకాలు- గదంతా నీట్‌గా వుంది. ఆమె పరిశీలన పూర్తి కాకముందే అతడు రెండు తువ్వాళ్ళు పట్టుకొచ్చాడు. వాటిని ఆమె చేతికిస్తూ "బాగా తడిసిపోయారు. తుడుచుకోండి" అన్నాడు. అప్పుడు చూసుకుందామె తనవైపు.

వంటికి అంటుకుపోయినట్టుందా తెల్లటి జార్జెట్ చీర, నడుము క్రింద నుంచి రెండు పాయలై అతుక్కుపోయింది. జాకెట్‌కీ పొత్తికడుపుకీ మధ్య చీర శరీరంతో కలిసిపోయి పచ్చగా మెరుస్తోంది, ఎత్తయిన రొమ్ములమీద-

చప్పున తల ఎత్తి చూసింది.

రావు ఎదురుగా లేడు. కిటికీలోంచి బయటికి చూస్తున్నాడు. ఒక తువ్వాల భుజంమీద వేసుకొని యింకోదాన్తో మొహం తుడుచుకుంది.

రావు కిటికీ తలుపు వేసేసి "ఊహూ ఇంకీ వర్షం తగ్గదు ఈ రాత్రికి" అన్నాడు వెనక్కి తిరుగుతూ. శైలజ సన్నగా వణికింది.

రావు అడుగు ముందుకేసి అనునయిస్తూన్నట్టూ, "చూడండి - మీరేమీ అనవసరంగా భయపడకండి, వర్షం తగ్గేవరకూ యిక్కడే ఉందురుగాని, నాకేం పర్లేదు. రాత్రి పన్నెండింటి వరకూ చదువుకుంటూ కూర్చోవడం నాకలవాటే" అన్నాడు.

సమస్యని తన కోణంలోంచే చూస్తున్న ఆ యిరవై ఆరేళ్ళ యువకుడివైపు ఆశ్చర్యంగా చూసింది ఆమె. రావు మొహంలో ఏ భావమూ కనపడలేదు. తుఫాను వచ్చే ముందు వాతావరణం బయట కనపడుతోంది.

"మీరు నన్ను యిబ్బంది పెడుతున్నానేమో అని ఏమీ అనుకోకండి. మీ యింటి అరుగు మీద యిలాటి వర్షంలో నేను నిలబడితే నన్ను లోపలికి పిలవరా మీరు?" అని ప్రశ్నించాడు.

ఈ మాటల్తో పూర్తిగా రిలాక్సయింది. అప్రయత్నంగా కుర్చీలో కూర్చుంది.

"పేరు ప్రకాశరావు. మౌళీ అండ్ పాణీ కంపెనీలో పార్టనర్ని" అన్నాడతను.

శైలజ దృష్టి అప్రయత్నంగా రాక్‌లోవున్న పెద్ద పెద్ద బౌండు పుస్తకాలమీద పడింది.

"ఇంత వర్షంలో యెక్కడికి వెళ్తున్నారు?" అతనే అడిగాడు.

"ఫ్రెండ్‌తో కలిసి సినిమాకి వెళ్ళాను. సినిమా వదిలేసరికి హోరున వర్షం, మధ్యలో రిక్షా పంచరయింది. వాడు మధ్యలో - మీ యింటిముందు వదిలేశాడు" అంది ఆమె చూపులు నేలమీదవాల్చి.

"-- మీరు వణుకుతున్నారు" క్షణం నిశ్శబ్దం తర్వాత అన్నాడు. శైలజ చప్పున తనవైపు చూసుకుంది. నిజమే, ఎంత ప్రయత్నించినా వణుకు ఆగడం లేదు. పైట పక్కకి జారి, వంటికి అతుక్కుపోయిన జాకెట్‌లోంచి తెల్లటి బ్రాసరీ ఎత్తుగా కనిపించేసరికి ఇంతసేపట్నుంచీ తను అలాగే మాట్లాడుతున్నానని గ్రహించి సిగ్గుతో కుంచించుకుపోతూ తువ్వాలు మెడచుట్టూ వేసుకొంది.

రావు యిదేమీ గమనించకుండా "మీ యింట్లో వాళ్ళు కంగారుపడుతూ వుంటారా?' ' అనడిగాడు.

"లేదు" అంది శైలజ "నేను రూంలో వుంటున్నాను, మా వాళ్ళు ఎవరూ లేరు ఈ వూళ్ళో."

"మీరెక్కడ పనిచేస్తున్నారు ?"

"సెక్రటేరియేట్‌లో"

రావు లేచి మళ్ళీ కిటికీ తలుపు తెరచి చూశాడు. జుట్టుమీద నుంచి జారుతున్న నీళ్ళని ఒత్తుకుంటూ ఉండిపోయింది ఆమె.

"వర్షం తగ్గేట్టు లేదు. బైట రిక్షాలు దొరకటంకూడా కష్టమే. ఇదంతా చూస్తోంటే మీరీ రాత్రికి నా అతిథ్యం స్వీకరించాల్సి వచ్చేట్టూ వుంది" నవ్వాడు రావు. ఆమె బిత్తరపోయి అతని వేపు చూసింది.

"ఇలా రండి" అంటూ లోపలికి నడవబోయి ఆమె రావడంలేదని గమనించి గుమ్మం దగ్గిర నిలబడి వెనక్కి తిరిగి, "లోపలికి రండి ప్లీజ్" అన్నాడు అభ్యర్థిస్తూ.

ఆమె లేచి అతన్ని అనుసరించింది. అతను లైట్‌వేసి "మీ చీర బాగా తడిసిపోయింది పిండేసి కట్టుకురండి. నేను బయట కూర్చుంటాను." అని జవాబు కోసం ఎదురుచూడకుండా తలుపు దగ్గరగావేసి వెళ్ళిపోయాడు.

అతని కమాండ్ చూస్తుంటే ఆమెకు కొద్దిగా కోపం వచ్చింది. తలుపు సందులోంచి చూసింది. అతను కుర్చీలో అటువైపు తిరిగి కూర్చొని వున్నాడు. ఆమె చీరవిప్పి పిండి మళ్ళీ కట్టుకోవడానికి పట్టే అయిదు నిమిషాల్లో దాదాపు పదిహేనుసార్లలా చూసింది. అతను ఒకసారయినా తలతిప్పి వెనక్కి చూళ్ళేదు.

మళ్ళీ అతను కూర్చున్న గదిలోకి వచ్చి కుర్చీలాక్కొని కూర్చుంటూ, అతని ఎదురుగా వున్న అద్దం చూసి ఉలిక్కిపడింది. తను మామూలుగా లోపలి గదిలో వుంటే కనబడదు కానీ తలుపు సందులోంచి తను చూడటం అతను గమనించే ఉంటాడు. ఎందుకంటే సరిగ్గా అద్దంలోంచి ఎదుటిగది తలుపులు కనబడుతున్నాయి. ఈ భావం రాగానే ఆమె కుచించుకు పోయింది. కనీసం తను గడియాన్న పెట్టి ఉండవలసింది. 'ఛీ' అనుకుంది.

"నాకో చిన్న ఐడియా వచ్చింది." అన్న రావు మాటతో యీ లోకంలోకి వచ్చి, అతనివైపు ప్రశ్నార్థకంగా చూసింది. రావు చిరునవ్వుతో ముందుకు వంగి, " ఈ చలిలో కొంచెం వేడి వేడి టీ తాగితే ?" అన్నాడు. శైలజకి నవ్వొచ్చింది.

"పాలున్నాయా?" అడిగింది.

"లేవు, డికాషన్ తాగుదాం" అని ఆమె జవాబుకోసం ఎదురుచూడకుండా లోపలికి వెళ్ళాడు.

ఒక క్షణం గడిచింది. శైలజ కిటికీ తలుపులు తెరిచింది. ముందు కన్నా ఎక్కువైంది వర్షం. బాగా ఉరుముతోంది. ఈ వర్షం ఇలాగే కురుస్తే?

అసలు జరుగుతున్నదేమిటో ఒక క్షణం ఆమెకు అర్థం కాలేదు. ఇలా బ్రహ్మచారి ఇంటిముందు తనరిక్షా ఆగిపోవటం యేమిటి? తను యిదే అరుగు ఆశ్రయించడం ఏమిటి?

లోపల్నుంచి దభాలున ఎదో పడిన శబ్దం రావటంతో ఈ లోకంలోకి వచ్చి, కిటికీ తలుపులు వేసేసి లోపలికి చూసింది. పైనుంచి మైదాపిండి డబ్బా పడింది. ఆమె లోపలికి రావడం గమనించి అతను -- "ఆ మరుగుతున్న నీళ్ళ సంగతి కొంచెం చూడండి" అంటూ పక్కగదిలోకి వెళ్ళాడు.

శైలజ నడుంచుట్టూ కొంగు దోపుకొని పీట ముందు కూర్చుంది. ఇంతకుముందున్న థ్రిల్లు, కొత్తదనమూ తగ్గి కొంచెం స్థిమితంగా వుంది. చుట్టూ చూసింది - వంటిల్లు చాలా నీట్‌గా వుంది. ప్రతి డబ్బాకీ చిన్న లేబిల్ అతికించి వుంది. పక్కగా గ్యాస్‌స్టౌ, దానిపక్కనే పూర్తిగా స్టెయిన్‌లెస్ స్టీల్ సెట్టు అందముగా అమర్చబడి వున్నాయి.

ఆమె గమనింపు పూర్తికాకుండానే అతను మొహం తువ్వాలుతో తుడుచుకుంటూ వచ్చాడు. తల శుభ్రంగా దువ్వుకున్నాడు. కొనదేలిన ముక్కు, పెద్ద కళ్ళూ .... ఎర్రగా మెరిసే క్రింద పెదవీ, అతని వైపే చూస్తున్నదల్లా, అతను ఒకసారి తన కళ్ళలోకి చూడగానే పట్టుబడి పోయిచప్పున కళ్ళు దించేసుకుంది.

"నీళ్ళు మరిగిపోతున్నాయి, టీ పొడి వెయ్యండి" అన్న హెచ్చరికతో యీ లోకంలోకి వచ్చింది. అతనూ ఇంకో పీట లాక్కుని కూర్చున్నాడు. ఆమె టీ కలుపుతూంటే కదులుతూన్న ఆమె వేళ్ళ వంక చూస్తూ కూర్చొన్నాడు. అతనంత దగ్గిరగా కూర్చొని వుంటే ఆమె మనసులో అదోలాంటి స్పందన కలిగింది. ఏదో తెలియని ఆత్మీయత దాన్ని దాచుకోటానికి ఆమె ఏమీ ప్రయత్నించలేదు. "మీరొక్కరే వుంటున్నారా యిల్లంతా?" అని అడిగింది.

రావు నవ్వాడు.

"ఔను. పార్టిషన్‌లో ఈ యిల్లు నాకొచ్చింది. ఎలానూ ఈ ఊర్నించి కదిలేది లేదు. అందుకని ముందునించే ఒక్కొక్కటే ఎరేంజ్ చేసుకుంటున్నాను" అన్నాడు.

కాస్సేపాగి, "రండి బయటగదిలో కూర్చొని తాగుదాం" అన్నాడు. ఇద్దరూ గ్లాసులు పట్టుకొని బయటకొచ్చారు. కిటికీ తలుపు తీశాడు రావు. బయట వర్షం అలాగే వుంది. చల్లటి గాలి ఒక్కసారిగా లోపలికి తోసుకొచ్చింది. వచ్చి కుర్చీలో కూర్చొని నెమ్మదిగా సిప్ చేయసాగాడు. బయట నుంచి చల్లటి గాలి వీస్తుంటే అలా వేడి టీ తాగడం రిలాక్సింగ్‌గా

రోజుల క్రితం శైలజ అతనితో గడిపిన రాత్రిలా వుంది.

రావు టేబిల్ మీద ఫాన్ పెట్టాడు. స్క్రూడ్రైవర్‌తో ప్లగ్ విప్పాడు. మందమైన వైరొకటి తీసుకొని లోపలి రెండువైర్లూ కలిపి ప్లగ్ మామూలుగా బిగించేశాడు.

ఆరయింది.

బయట తలుపులు కొట్టిన చప్పుడు వినిపించింది.

"రండి, చాలా పంక్చువల్‌గా వచ్చేరే" అన్నాడు తలుపుతీసి. ఆమె నవ్వింది.

"వంట అయిందా?" చిలిపిగా అడిగింది.

"మీరు చాలా డామేజింగ్‌గా మాట్లాడుతున్నారు" అన్నాడు కుర్చీలాగుతూ. ఇద్దరూ కూర్చున్నారు.

"వానొచ్చేట్టుంది" అందామె, కిటికీలోంచి ఆకాశంవేపు చూస్తూ.

"ఫరవాలేదు. వస్తే మా యింట్లోనే పడుకోవచ్చు" ఆమెవైపు పరిశీలనగా చూస్తూ అన్నాడు. బ్లూ జార్జెట్ చీర మీద అదే రంగు జాకెట్ వేసుకుంది. చెంపలకు రాసుకొన్న పౌడరు పచ్చటి శరీరం మీద మెరుస్తూంది. తల తిప్పినప్పుడల్లా చెవికి వున్న రింగులు తమాషాగా ఊగుతున్నాయి.

శైలజ ముందుకు వంగి "ఏమన్నా కబుర్లు చెప్పండి" అంది.

"ఏం చెప్పను?"

"నేను మీ గెస్టుని. నన్ను ఇంకో మూడు గంటలు ఎంటర్‌టెయిన్ చెయ్యవలసిన బాధ్యత మీదే" అంది నవ్వి, నాలుకతో పెదాలు తడి చేసుకుంటూ.

"మూడు గంటలేమిటి! వర్షం వస్తే మళ్ళీ ఈ రాత్రికి ఇక్కడే..." అంటూ రెట్టించాడు.

"అబ్బా, ఆశ!" అంది ఆమె వెక్కిరింపుగా.

భోజనం చేసి ఇద్దరూ బయటికి వచ్చేసరికి ఎనిమిదిన్నర అయింది. అరగంట సేపు అవీ ఇవీ మాట్లాడుకొన్నాక- "ఇక నేను వెళతాను" అందామె లేస్తూ.

"అప్పుడేనా?" అన్నాడు రావు ఇష్టం లేనట్టు.

"వర్షం ఆగిపోయింది. మళ్ళీ తిరగబెడితే కష్టం."

"ఫరవాలేదు కాసేపు కూర్చోండి" అన్నాడు. ఆమె కూర్చొంది. ఒక్క క్షణం ఇద్దరూ మాట్లాడలేదు. రావు నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ - "మీరీ చీరలో బాగున్నారు?" అన్నాడు.

ఆమె తనవైపు పరీక్షగా చూసుకొని "థాంక్స్" అన్నది.

"చాలా ఉక్కగా వుందికదూ" అన్నాడు కుర్చీలోంచి లేస్తూ.

శైలజ మాట్లాడలేదు. రావు కుర్చీలో నుంచి లేచి ఫాన్ సరిగ్గా అమర్చాడు. ప్లగ్ జాగ్రత్తగా పట్టుకుని హోల్డరులో పెట్టాడు.

అంతే-

'టప్' మని ఎక్కడో శబ్దమయింది. ఫ్యూజ్ పోయింది. గదంతా చీకటి అలుముకుంది. దూరంగా నీటి చుక్కలు పడుతున్న శబ్దం తప్ప తంతా నిశ్శబ్దంగా వుంది.

"అగ్గిపెట్టె ఎక్కడుంది?" అడిగిందామె.

రావు మాట్టాడలేదు. శైలజ కుర్చీలోంచి లేవచోయింది. అంతలో రావు రెండు చేతులతోనూ ఆమె భుజాలు పట్టుకుని దగ్గరకు లాక్కుని గుండెలకి గట్టిగా హత్తుకున్నాడు.

ఈ హఠాత్పరిణానికి క్షణంపాటు బిత్తర పోయిందామె. అంతలోనే తేరుకుని అతని కౌగిలిలో గింజుకోసాగింది. అతను కౌగిలి మరింత బిగించి ఆమె పెదవుల వైపు వంగాడు.

"వదలండి, ప్లీజ్" అందామె రుద్ధకంఠంతో.

రావు గుసగుస లాడుతున్నట్టు "ఫరవాలేదు" అంటూ మరికొంచెం దగ్గరగా లాక్కొన్నాడు.

ఈసారి ఆమె ప్రతిఘటించలేదు. రావు ఆమె కళ్ళమీద ముద్దుపెట్టుకుని అక్కడ తడి తగలడంతో అప్రయత్నంగా కౌగిలి కొంచెం సడలించాడు. అంతే- ఆమె కుప్పలా అతని కాళ్ళముందు కూలిపోయింది.

రావు క్షణం పాటు ఏమీ తోచనట్టు బిత్తరపోయాడు. వంగి మోకాళ్ళ మీద కూర్చొని- "శైలజగారూ" అన్నాడు. నిశ్శబ్దంగా రోదిస్తున్నదల్లా ఒక్క సారిగా ఆ పలకరింపుతో బావురుమన్నది.

రావు చటుక్కున లేచి ఆ చీకటిలో తడుముకుంటూ కొవ్వొత్తి వెలిగించాడు. వంటింట్లోకి వెళ్ళి గ్లాసుతో నీళ్ళు తీసుకొచ్చి ఆమె చేత బలవంతంగా తాగించాడు. కొవ్వొత్తి తీసుకుని ముందు గదిలోకి వచ్చి ఫ్యూజ్ వైర్ సరిచేశాడు ఇదంతా చెయ్యడానికి రెండు నిముషాలు పట్టింది. ఫ్యూజ్ వెయ్యగానే లైట్లు వెలిగాయి. ఆమె వేపు ఆవెలుతురులో పరిశీలనగా చూశాడు. ఆమె ఇంకా కొద్దిగా వెక్కుతూంది.

రావుకు తన మీద తనకే అసహ్యమేసింది.

ఆమె ప్రక్కనే కూర్చొని - "సారీ, అయామ్ రియల్లీ సారీ" అన్నాడు. ఈ మాటలు అతను మామూలుగా చెప్పలేదు, అతని గుండెల్లోంచి వచ్చినాయి అవి. ఆస్థితిలో ఉండికూడా ఆమె అతనిమాటల్లోని సిన్సియారిటీని గుర్తించింది. తల ఎత్తి క్షణం సేపు అతని వైపు చూసి తల దించేసుకుంది. ఆ క్షణంలో ఆమె కళ్ళలో కనబడిన విస్మయాన్ని గమనించి రిలాక్సయ్యాడు లేచి కిటికీ దగ్గరగా వెళ్ళి చెక్క మీద చెయ్యి వేసి బయట చీకటి గదిలోకి చూస్తూ నిలబడ్డాడు.

అతని మనసులో అస్పష్టమైన భావాల అలజడి రేగింది. 'తను చెప్పదలుచుకున్నది ఎలా చెప్పాలా' అన్న ఆలోచనతో కొంచెం సేపు అలాగే ఉండిపోయాడు. తరువాత అతని కంఠం ఆ గదిలో వినిపించసాగింది.

"నిజానికి నా తప్పేమీలేదు శైలజా నిజం! ఆ రోజు మీరు వెళ్ళి పోయాక నాప్రవర్తనని యింకో కోణం లోంచి ఆలోచిస్తే - నేను మీ మనసు సరిగ్గా అర్థం చేసుకోలేదనీ, నేనుయింకోలా ప్రవర్తించి ఉంటే మీరు మెచ్చుకుని ఉండేవారనీ అనిపించింది."

ఆమె అర్థంకానట్టు చూసింది. అతను వెనక్కి తిరుగుతూ అన్నాడు.

"పవిత్రత గురించి మీ కెటువంటి అభిప్రాయం ఉంటుందో మాకూ అలాంటి భావమే ఉంటుంది. మీలాగే పవిత్రంగా బ్రహ్మచర్యాన్ని గడిపి, ఎవరో అమ్మాయిని పెళ్ళి చేసుకుని, సిన్సియర్‌గా బ్రతికెయ్యాలని, ప్రేమకి పవిత్రతని ఆపాదించాలని మొగాళ్ళు కూడా అనుకుంటారు-

పోతే ఈ సంఘటన. మగవాడికి సంబంధించినంత వరకు దీనికి పెద్ద విలువ యివ్వనక్కరలే దనుకుంటాను. ఎందుకంటే అతనెప్పుడూ జీవితంలో స్త్రీపట్ల అఫెన్సు చూపిస్తాడు. బాధ్యతగా ప్రవర్తించ వలసింది స్త్రీయే

ఒక కంపార్టుమెంట్‌లో ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ప్రయాణం చేస్తున్నారనుకోండి. తన చూపులతోనూ సంభాషణతోనూ ఆ అమ్మాయిని కదిలించడానికి ప్రయత్నిస్తాడు అతను. వెంటనే ఆ అమ్మాయి ఇతని ప్రవర్తనకి ఏమీ కదలిక చూపించ లేదనుకోండి- ఆ అబ్బాయి ఆ విషయం మరచిపోయి ఏపుస్తకం చదవటంలోనో, కిటికీలోంచి బయటకు చూడటంలోనో మునిగిపోతాడు. ఒక రాయి విసిరి చూద్దామనే మనస్తత్వం మొగాడికి దేవుడిచ్చిన శాపం. తనపట్ల నమ్మకాన్ని పెంచుకోవటం కోసం మగవాడు చేసుకునే ఆత్మవంచన ఇది.

ఒకవేళ ఆ అమ్మాయి అతని ప్రవర్తనకి కదలిక చూపించిందనుకోండి. అప్పుడు అతను ఆ అమ్మాయికీ తనకీ మధ్య జరిగిన సంఘటనని ఒక అనుభవంగా గుర్తుంచుకుంటాడే తప్ప, దానికొక విలువనిచ్చి ఆ అమ్మాయిని గుర్తుపెట్టుకోడు ఇది మనస్సుకు సంబంధించింది కాదు - అనుకుంటాడు. మగవాడి భావాలకీ, చేష్టలకీ సంబంధం ఉండదు" అతను ఆమె మొహంలో కదులుతున్న భావాల్ని గమనించి - "మీకు నేను చెప్పేదేదీ అర్థంకాలేదా?" అని ప్రశ్నించాడు

ఆమె మాట్లాడలేదు. అతను ఆమె దగ్గరగా వచ్చి కూర్చొంటూ నెమ్మదిగా అన్నాడు. "మీరు వెళ్ళిపోయిన తరువాత ఆలోచిస్తే నాకేమని పించిందో తెలుసా?" అని ప్రశ్నించాడు.

ఆమె తలఎత్తి అతనివైపు ప్రశ్నార్థకంగా చూసింది. రావు సంభాషణవల్ల ఆమెలో ముందున్న ఉద్విగ్నత తగ్గింది.

రావు అన్నాడు "ఆ రోజు మీరు యింటికివెళ్ళి 'వీడకి ఏం చేతకాదు, పిరికి' అనుకున్నారేమో అనుకున్నాను. అలోచించిన కొద్దీ ఆ భావమేస్థిరపడిపోయింది."

శైలజ మొహం చిట్లించి అసహ్యంగా "ఛీ" అంది. రావు మొహం వాడిపోయింది.

"నేను మాత్రం ఏం చెయ్యను?" అన్నాడు శుష్కంగా నవ్వి.

"హోటల్లో కూర్చుని మనం ఇడ్లీకి ఆర్డరిచ్చిన తరువాత పక్క వాడు దోసెతింటుంటే దానకి ఆర్డరిస్తే బాగుండేదేమో అనిపిస్తుంది... అదే బలహీనత! పక్కవాడి అనుభవంతో ఏదో ఆనందాన్ని మనం మిస్సవుతున్నామేమో అన్న అనుమానం".

ఈ అనుమానమే నన్నీ పనికి ప్రోత్సహించింది. నన్నర్థం చేసుకోండి."

శైలజ మాట్లాడలేదు.

రావు ఒక నిశ్చయానికి వచ్చిన వాడిలా లేచి వెళ్ళి తలుపు తీశాడు. బయట వర్షం పూర్తిగా తగ్గిపోయింది. వెనక్కి వచ్చి శైలజ ఎదురుగా నిలబడ్డాడు. ఆమె తలఎత్తి చూసింది

"మన ఈ స్నేహం ప్రేమలోకి, ఆ తరువాత పెళ్ళిలోకి దిగేటంతగా పెరుగుతుందని నేననుకోను. కాని మన పరిచయం ఈ అపార్థంతో ఖిడిపోవడం నాకిష్టం లేదు. చాలా సిన్సియిర్‌గా చెపుతున్నాను- " అని క్షణం ఆగి- "మీరు వెళ్ళిపోదలచుకుంటే వెళ్ళిపోండి... వర్షం పూర్తిగా తగ్గిపోయింది. కానీ, నేను చెప్పింది అర్థం చేసుకున్నారనీ, నన్ను క్షమించారని

